# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు PAGES : 16






భూపాలపల్లిలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సారయ్య

## ములుగు, భూపాలపల్లికి జననేత

నేడు రెండు నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు

- సభా స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సారయ్య
- భద్రత కట్టుదిట్టం చేసిన చేసిన పోలీసులు
- పకడ్బందీగా పార్కింగ్ స్థలాలు
- లక్షలాదిగా తరలిరానున్న ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు
- గులాబీమయమైన రెండు నియోజకవర్గాలు

16

*'కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డం.. కరెంటు ఉండక, నీళ్లు పారక పొలాలు ఎండి పడ్డినం.. ఆరుగాలం కష్టం చేతికి రాక గుడ్లళ్ల నీళ్లు గుడ్లళ్లనే కుక్కుకున్నం. ఆ రోజులు తలుసుకుంటెనే భయమైతాంది.. అవి పీడదినాలు. మళ్ల ఆ రోజులు రావద్దని కోరుకుంటున్నం. బీఆర్ఎస్ పాలనలోనే ఎవుసం మంచిగైంది. రైతులకు ఏంకావాల్నో తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండుడు మా అదృష్టం.. ఆగంజేసే కాంగ్రెస్ వద్దు.. అండగ ఉన్న బీఆర్ఎస్‌కే మా మద్దతు' అని రైతులు, ప్రజలు ముక్త కంఠంతో చెబుతున్నారు. మూడు గంటల కరెంటు వ్యవసాయానికి ఏ మూలకూ సరిపోదని, 24గంటల కరెంటు ఉంటేనే ఏటైమ్‌కు నీళ్లు పెట్టాలన్నా వీలుగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఇక ధరణిని లేకుండజేస్తామని అంటున్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరని, దళారుల రాజ్యం వస్తే చీకటి రోజులేనని ఘంటాపథంగా చెబుతున్నారు.*

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 23



# కాంగ్రెస్‌తో ఆగమే..

ఆ పార్టీ వద్దు.. ఆ కష్టాలు వద్దు

## రేవుకచ్చిన ఎవుసాన్ని ఖరాబు చేయద్దు

సెంటర్ స్ప్రెడ్‌లో..

- మూడు గంటల కరెంటు ఏ మూలకూ సరిపోదు
- ధరణి వద్దంటున్న ఆ పార్టీని ఎవరూ నమ్మరు
- దళారుల రాజ్యం రానేవద్దు
- మునుపటి రోజులు చీకటి రోజులే
- స్పష్టం చేస్తున్న రైతులు, ప్రజలు
- అండగ ఉన్న బీఆర్ఎస్‌కే మద్దతంటూ జేజేలు



### కరెంటుతో పెట్టుకుంటే కాంగ్రెస్ నాశనమే..

రాయపర్తి : కొన్నేండ్ల కాన్నుంచి కరెంట్ విషయంలో ఎటువంటి సమస్యలు లేకపోవడంతో రైతులంతా సంతోషంగా పంటలు పండించుకుంటాన్రు. ఎనుకట ఎవుసానికి పొద్దాంక మూడు గంటలు, తెల్లందాక నాలుగు గంటలు ఇచ్చేదాయె. దాంతోటి పారిన దొయ్యే పారేది. తడిసిన కాలువే తడిసేది. కష్టపడి ఏసిన పంటలను కాపాడుకునేందుకు తెల్లంగదెల్లార్లు బాయిల కాడ.. బోర్ల కాడనే పండుకునేది. రైతులంతా వరి నాట్లు వేయంగనే ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేది. మోటర్లు, స్టాటర్‌లు కాలిపోయేది. అప్పట్ల ఆటోమేటిక్ స్టార్టర్లు లేని బాయిలే లేకుండె.. కానీ గిప్పుడా పరిస్థితులు లేవు. స్టార్టర్లను ఏనాడో అటక ఎక్కిచ్చినం. సారు కడుపు సల్లగుండ ఇరాం లేకుండా కరెంట్ ఇస్తుండడంతో పంటలు బగా పండుతానయ్. మేము చేసిన కష్టం అక్కెరకు వత్తాంది. కరెంట్‌ను తీసేసినా.. కరెంట్ గురించి తప్పుగా మాట్లాడే పార్టీలు ఈ ఎలక్షన్‌లో నామరూపాలు లేకుండా కొట్టుకుపోతయ్.

- పీ భిక్షపతి, రైతు, రాయపర్తి



కాజీపేట : వైఎస్సార్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

## అందుబాటులో ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా..

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- పార్టీలో చేరిన వారిని కాడుకుంటాం
- ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్
- 61, 62వ డివిజన్లలో విస్తృత ప్రచారం

16



ఖిలావరంగల్ : బొల్లికుంటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పక్కన ఎంపీ పసునూరి దయాకర్

## పొలిటికల్ టూరిస్టులతో ఒరిగేది శూన్యం

- ప్రణాళికలు లేని పార్టీలు కాంగ్రెస్, బీజేపీ
- సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్
- కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి సాధ్యం
- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి : పరకాల ఎమ్మెల్యే చల్లా
- ఖిలావరంగల్, సంగెం మండలాల్లో ఎన్నికల ప్రచారం

16



అన్నారంలో వృద్ధుడిని ఓటు అడుగుతున్న అరూరి రమేశ్

## మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి

- ప్రజల రుణం తీర్చుకుంటా.. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం
- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు
- వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్

14



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్

## మరింత సేవ చేస్తా

- మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి.. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలి : బీఆర్ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్
- ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో విస్తృత ప్రచారం

11

## కాంగ్రెస్.. కరోనా కంటే డేంజర్

- వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలటా?
- పదేళ్లుగా 24 గంటల విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

3